www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 21 | జనవరి | 2026 పేజీలు : 8



# దేశంలో వామపక్షాలదే భవిష్యత్











దేశంలో వామపక్షాల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్న తరచూ వినిపిస్తున్నదని ఈ దేశ భవిష్యత్తే వామపక్షాలపై ఆధారపడి ఉందని నాలుగు ప్రధాన వామపక్షాల నేతలు స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం మునుపెన్నడు లేనంత సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నాయని ఆర్ఎస్ఎస్, బిజెపితో ఈ దేశంలో స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలుగుతుందని 'సర్' పేరుతో ఓటు హక్కును జనాభా లెక్కల పేరుతో అసలు జనాభా నుంచే తొలగించే కుట్రకు బిజెపి ప్రభుత్వం పూనుకుందన్నారు. ఐక్య ఉద్యమాలే ఫాసిస్టు శక్తులను అడ్డుకోగలవని వామపక్ష నేతలు స్పష్టం చేశారు. ఈ దేశంలో మతోన్మాద శక్తులను నిలువరించగలిగే శక్తి కార్మిక వర్గం పక్షాన పోరాడగలిగే శక్తి ఆర్థిక అసమానతలు లేని కుల రహిత సమాజాన్ని నిర్మించగలిగే శక్తి వామపక్షాలకే ఉందని భవిష్యత్ వామపక్షాలదేనని వారు స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో మతతత్వ శక్తులను ఎదుర్కోవడంతో పాటు కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని కాపాడుకుంటామని లెఫ్ట్ నేతలు తెలిపారు. ఈ దేశంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కోసం వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మాహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు చేసే కుట్రలను అడ్డుకుంటామని వారు తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కలుపుకుని ఈ దేశంలో లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని భారతరాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై మంగళవారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో సెమినార్‌లో నిర్వహించారు. ఈ సెమినార్‌కు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, సిపిఐ(ఎంఎల్)లేబరేషన్ జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి జి. దేవరాజన్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రసంగించారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

మెయిన్‌లో..

-ప్రమాదంలో ప్రజాస్వామ్యం
-మతతత్వ శక్తులను ఐక్యంగా ఎదుర్కొందాం
-వర్గ రహిత సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం
-సెమినార్‌లో వామపక్షాల నేతలు

## మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ



- ఏడాదిలో అండ్ గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తి
- డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

2 లో

## సేంద్రియ వ్యవసాయ ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు

-సమాజాన్ని పట్టిపీడిస్తున్న కృత్రిమ ఎరువులను నిరోధించాలి
-సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ

2 లో



# రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్‌కుమార్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సిసిఎల్ఎ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూ భారతి గ్రామాల రీ సర్వేపై సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్‌కుమార్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాల్లో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. లైసెన్డ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, రెండవ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటి వరకు 3,500 మంది లైసెన్డ్ సర్వేయర్లను కేటాయించినట్లు ఈనెలలో మరో 2వేల మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదన పు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. రెండవ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని లైసెన్డ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. 22ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎల్ఎకు అందించడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న చోట సబ్ రిజిస్ట్రార్ రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజు వారి నివేదికను సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఎవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తహసీల్దార్లు సైదులు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పులుల అంచనా ప్రారంభం

**-జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**









**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో అఖిల భారత పులుల అంచనా (సర్వే) ప్రారంభించినట్లు జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. భారత ప్రభుత్వ ఆదేశాలు, జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఖమ్మంజిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత పులుల అంచనా (సర్వే) మంగళవారం జిల్లాలో ప్రారంభమైందని సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. అటవీ సిబ్బంది, వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్ధారిత ట్రాన్సెక్ట్ లైన్ల ద్వారా అడవుల్లో సంచరిస్తూ సర్వే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పులుల పాద ముద్రలు, విసర్జితాలు, చెట్లపై ఉండే గోళ్ల గుర్తులు వంటి సంకేతాలను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరిస్తారని ఆయన తెలిపారు. గణనలో పారదర్శకత, ఖచ్చితత్వం కోసం ఎం స్ట్రైప్స్ మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తూ దీని ద్వారా జియో ట్యాంగింగ్‌తో కూడిన సమాచారాన్ని రియల్ టైమ్‌లో కేంద్ర సర్వర్‌కు అనుసంధానించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కేవలం పులులకు మాత్రమే పరిమితం కాకుండా అడవిలోని ఎర జీవుల సాంద్రత, పర్యావరణ స్థితిగతులు ఇతర వన్యప్రాణుల జీవ వైవిధ్య గణాంకాలను కూడా క్రోడీకరిస్తుందన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ వ్యూహాల రూపకల్పనకు ఈ సర్వే డేటా అత్యంత కీలకమన్నారు. జిల్లాలో వన్య ప్రాణుల కదలికలు, వాటి ఆవాసాల భద్రతను బలోపేతం చేయడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి, స్వచ్ఛంద సేవకులకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రవాణా ఏర్పాట్లు

**-మేడారం జాతరకు ఖమ్మం రీజియన్‌లో 244 బస్సులు**
**-ఆర్టీసి రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అతిపెద్ద గిరిజన జాతరైన సమ్మక్క సారలమ్మ (మేడారం) జాతరకు ప్రయాణికులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలుగకుండా ఖమ్మం రీజియన్ పరిధిలో 244 బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ మంగళవారం తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తగిన ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో జరిగిన మేడారం జాతర అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఈ ఏడాది జాతరకు అవసరమైన ప్రణాళికలు రూపొందించామని ఆర్ఎం తెలిపారు. 2024 మేడారం జాతరలో మొత్తం 2,36,909 మంది భక్తులు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక సంఖ్యలో భక్తులు ఆర్టీసి సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున ఈ ఏడాది జాతరకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు అందుకు అవసరమైన ఆదేశాలను డిపో మేనేజర్లకు, సిబ్బందికి అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది మేడారం జాతరకు ఖమ్మం రీజినల్ పరిధిలో 10 జాతర పాయింట్ల నుండి 244 బస్సులను నడపనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు ఈనెల 25 నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈనెల 27 మంగళవారం నుంచి ఈనెల 31 శనివారం వరకు పూర్తి స్థాయిలో బస్సులు నడుస్తాయని తెలిపారు. ఖమ్మం డిపో తరుపున ఖమ్మం పాయింట్ నుంచి 10 బస్సులు, ఇల్లందు పాయింట్ నుంచి 40 బస్సులు, సత్తుపల్లి డిపో తరుపున ఏటూరునాగారం పాయింట్ నుంచి 17 బస్సులు, చర్ల పాయింట్ నుంచి మూడు బస్సులు, వెంకటాపురం పాయింట్ నుంచి ఆరు బస్సులను నడపనున్నట్లు తెలిపారు. భద్రాచలం డిపో తరుపున భద్రాచలం పాయింట్ నుంచి 21 బస్సులు, పాల్వంచ పాయింట్ నుంచి 15 బస్సులు, కొత్తగూడెం డిపో తరుపున కొత్తగూడెం పాయింట్ నుంచి 110 బస్సులు, మణుగూరు డిపో తరుపున మణుగూరు పాయింట్ నుంచి 16 బస్సులు, మంగపేట పాయింట్ నుంచి ఐదు బస్సులు మొత్తం 244 బస్సులు మేడారం జాతరకు నడపబడతాయన్నారు. మేడారం జాతరకు సంబంధించి ఖమ్మం వయా గుండాల పసరాకు రూ. 360 ఛార్జీ ఉంటుందన్నారు. ఇల్లందు నుంచి మేడారం వయా గుండాలకు రూ. 270, కొత్తగూడెం నుంచి మేడారంకు రూ. 350, భద్రాచలం నుంచి మేడారంకు రూ. 300, మణుగూరు నుంచి మేడారంకు రూ.210, ఏటూరునాగారం నుంచి మేడారంకు రూ.80, మంగపేట నుంచి మేడారంకు రూ.110, పాల్వంచ నుంచి మేడారంకు రూ. 310, చర్ల నుంచి మేడారం వయా ఏటూరు నాగారం రూ. 250, వెంకటాపురం నుంచి మేడారంకు రూ.150 బస్ ఛార్జీ ఉంటుందని తెలిపారు. అమ్మవారి గద్దెలకు అతి సమీపం వరకు అనుమతించబడే ఆర్టీసి బస్సుల్లో భక్తులు సురక్షితంగా ప్రయాణించి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఆర్ఎం కోరారు.

## సేంద్రియ వ్యవసాయ ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని...అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయంలో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హాస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్న జీయర్ లౌకికఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని... కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్.మండల కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి నారాయణ, ఆలేటి ఉమామహేష్, ఎస్.కె సత్తార్, మూడు శీను పాల్గొన్నారు.

## మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/ మధిర :** స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క అన్నారు. మధిర మున్సిపాల్టీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్‌లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒక్కరోజే మధిర మున్సిపాల్టీ పరిధిలో 10,277 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు మధిర మున్సిపాల్టీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5వేల మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయ సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతుందని, శుభ్రతతో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని అన్నారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర సిమెంట్ వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తాయిన తర్వాత హాయిగా ఆందంగా అనిపిస్తుందని, అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించాలని తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రిట్మెంట్ చేస్తారని, ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం సిసి రోడ్లు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎన్ఆర్ఐ నగదు వితరణ



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని పెద్దమునగాల పాఠశాలలో చదువుకొని ప్రవాసభారతీయుడుగా ఉన్నటు వంటి కొదుమూరి విష్ణు తను చదువున్న పాఠశాలకు మంగళవారం రూ 25 వేలు నగదును వితరణగా అందించాడు. అనంతరం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభాపాఠవ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచిన బాలబాలికలకు నగదు బహుమతి అందించారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభాపాఠవ పరీక్షలో ఇదే పాఠశాల విద్యార్థిని తుప్పతి స్పందన జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికకాబడింది. తృతీయస్థానం పొందిన బాలబాలికలకు పాఠశాల ఉపాధ్యాయబృందం శ్రీదేవి, పద్మ, విష్ణు, రామారావు రూ 6 వేల నగదు పురస్కారం అందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య మాట్లాడుతు తుప్పతిస్పందన రాష్ట్రస్థాయిలో విజేతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాధాకృష్ణ, దేరంగుల వెంకటేశ్వర్లు, అంజయ్య, విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ కల్పిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడిఎం సుజిత్‌కుమార్ సూచించారు. మంగళవారం తల్లాడ డిసిసిబి బ్యాంక్ ఎదుట ఇన్సూరెన్స్‌లు, లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన ఆటల్ ఫెన్సన్ యోజన, రూపే కార్డులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తల్లాడ డిసిసిబి మేనేజర్ కవిత అసిస్టెంట్ మేనేజర్ ఉషా, ఎఫ్ఎల్‌సి ముఉరలీమోహన్‌రావు, మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..



**ప్రజాపక్షం/ తల్లాడ :** క్రీడలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభతో పాటు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ అన్నారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో లూర్థుమాత హైస్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సిఎం కప్ ఆటల పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడా పోటీల్లో కూడా చాలా విధంగా ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, యూనివర్సల్ పిటి నాగేశ్వరరావు, లూర్థుమాత హైస్కూల్ పిటి చలపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం అందించటం అభినందనీయం

**- ఉచిత మెడికల్ క్యాంపులో డిప్యూటీ సిఎం భట్టి**
**- యుకె ఎన్‌జిఓ, కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు**



**ప్రజాపక్షం/ మధిర :** షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం అందించటం గొప్ప విషయమని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో యుకె స్వచ్ఛంద సంస్థ, కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని భట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని, పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంప్ ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందు జాగ్రత్తపడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ సినీనటుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబసభ్యుల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని, ప్రసిద్ధ చిన్ననాటి నుంచి సేవా భావంతో తన నాన్న పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీనటుడు కృష్ణంరాజు కుటుబంతో తన కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని, కృష్ణంరాజు కూతురు ప్రసిద్ధ తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కిడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి వైద్య సహాయం భవిష్యత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలు ఈ క్యాంపు ద్వారా తెలియచేయడం ఆనందదాయకం అన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రముఖ వైద్యులు వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుందని, కాని వారు నేరుగా మధిరకువచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలపై సమీక్ష

**కష్టపడే వారిని పార్టీ గుర్తిస్తుంది : ఎమ్మెల్యే రాందాస్ నాయక్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన కాంగ్రెస్‌ప ఆర్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. 20 వార్డుల నుండి ముఖ్య కార్యకర్తలు యొక్క అభిప్రాయాన్ని తీసుకున్న అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని, అందుకు తన రాజకీయ ప్రస్థావమే ఉదాహరణ అని ఆయన అన్నారు. గతంలో ఎన్నోమార్లు ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగబడి టికెట్ రాకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్నానని, ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన తెలిపారు. అలాగే పార్టీని నమ్ముకొని పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నా. మున్సిపాలిటీలో 20 వార్డులు కైవసం చేసుకోవాలని అందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధిష్టానం అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తే అతని గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అందరూ ఏకంగా పనిచేస్తే విజయం సులభం అవుతుందని ఆయన అన్నారు. అధికారం కోల్పోయి అడ్రస్ లేకుండా పోయిన కొందరు నాయకులు వైరాలో అవాక్కులు, చవాకులు పేలుతున్నారని వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే ఆ పనులు కావంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మరో ఆరు నెలల వ్యవధిలోనే మున్సిపాలిటీలో సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్డు పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దాసరి దానియేలు, పొదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, గరిడేపల్లి కిషోర్, పమ్మిఅశోక్, దార్న రాజశేఖర్, గుడిపూడి సురేష్, బత్తుల గీత, గుగులోతు లక్ష్మీ బాయి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస రావు, కొప్పురావూరి శబరినాథ్, జవ్వాజి నాగరాజు, షేక్ అన్సర్, పెద్ద ప్రోలు లక్ష్మ య్య, కన్నెగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై ఖమ్మం రూరల్ ఎస్ఐ దాష్టీకం

**-విచక్షణారహితంగా కొట్టడంతో మూర్ఛతో**
**కుప్ప కూలిన యువకుడు**
**-ఆసుపత్రికి వచ్చి పరామర్శించిన సిపిఐ నేతలు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఓ కాంగ్రెస్ నేత ప్రోద్భలంతో ఓ ఎస్ఐ విచక్షణారహితంగా చేయి చేసుకోవడంతో యువకుడు మూర్ఛతో ఆసుపత్రి పాలైన ఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మంరూరల్ మండలం దారేడు గ్రామానికి చెందిన సిపిఐ మాజీ సర్పంచ్ బత్తిని సీతారాములు, కుమారుడు కిరణ్‌కు ఇంటి పక్కన ఉన్న కుటుంబంతో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన ఎస్ఐ హరికృష్ణ, మరి కొంతమంది కానిస్టేబుల్స్‌తో కలిసి విచక్షణారహితంగా చేయి చేసుకున్నారు. దీంతో భయపడిపోయిన సదరు యువకుడు మూర్ఛ(ఫిట్స్) వచ్చి కింద పడిపోయాడు. స్టేషన్ బైట ఉన్న తల్లిదండ్రులకు విషయం తెలియజేయడంతో వారు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. కాగా సదరు యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఐసియులో పర్యవేక్షణలో ఉంచడం జరిగిందన్నారు. నా కుమారుడిపై పోలీసులు దాడి చేయడంలో మా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకట్ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు బత్తిని సీతారాములు ఆరోపిస్తున్నాడు.

**సిపిఐ నేతల పరామర్శ...**

విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ సిపిఐ వందేళ్ల వేడుకలోని సెమినార్ నుంచి ఆసుపత్రికి వెళ్లి యువకుడిని పరామర్శించారు. అధైర్యపడవద్దని యువకుడికి ధైర్యం చెప్పారు. అలాగే సీతారాములును ధైర్యంగా ఉండాలంటూ ఓదార్చారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. న్యాయం జరిగిలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని భరోసాను కల్పించారు.

**చేయిచేసుకోవడం అవాస్తవం : ఎస్ఐ హరికృష్ణ**

తమ ఇంటి పక్కన చుట్టమైన యువకుడిపై కిరణ్ గొడవ పెట్టుకుని, దాడి చేసి గాయపరిచాడు. ఈ నేపథ్యంలో అతనిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చాము. గొడవలేందుకు అని కౌన్సిలింగ్ ఇస్తుండగా..ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆసుపత్రిలో చేర్పించాము. అతనికి అనారోగ్య సమస్య ఉన్నట్లు తండ్రే తమతో స్వయంగా తెలిపాడు. సదరు యువకుడు గతంలోనూ ఇటువంటి ఘర్షణలలో కేసుల్లో ఉన్నట్లు ఎస్ఐ తెలిపాడు.

# కళాశాల అదనపు గదులకు రూ.3కోట్లు నిధులు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 అదనపు తరగతులు గదుల నిర్మాణానికి కావాల్సిన రూ.3కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితే రానా ఉత్తర్వులను విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక శాఖామాత్యులు మల్లు భట్టివిక్రమార్క వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశబూల ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల తరపు నుండి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , విద్యుత్‌శాఖ మాత్యులు భట్టివిక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కి, ఇతర పెద్దలకు కళాశాల నుంచి ధన్యవాదాలు తెలియజేశారు.

# గౌడ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం




**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండలంలోని గౌడ కులస్తుల హక్కుల పరిరక్షణకై పోరాటాలు చేయనున్నట్లు గౌడహక్కుల పోరాటసమితి మండల అధ్యక్షుడు పెద్దప్రోలు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంకొణిజర్లలో గౌడజనుల హక్కుల పోరాటసమితి నూతన మండల అధ్యక్ష, కార్యదర్శుల నియామకం జరిగింది. మండల అధ్యక్షుడిగా తనికెళ్ల గ్రామానికి చెందిన పెద్ద ప్రోలు నాగేశ్వరరావుగౌడ్‌ను, మండల ప్రధాన కార్యదర్శిగా పొట్లపల్లి నాగేశ్వరరావుగౌడ్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుండ్ల రామాంజనేయులును నియమించారు. వారి నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దావా ముత్యాలరావు, రఘునాధపాలెం మండల అధ్యక్షుడు గునగంటి రామారావుగౌడ్ పాల్గొన్నారు.

# వైద్య వృత్తి నుండి ప్రజాక్షేత్రంలోకి డాక్టర్ చంద్రకళ

**మున్సిపల్ ఎన్నికల బరిలో నిలవనున్న డాక్టర్ చంద్రకళ**





**ప్రజాపక్షం/వైరా:** వైద్య వృత్తిలో గత 20 సంవత్సరాలుగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ లయన్స్‌క్లబ్ ద్వారా ఎంతోమందికి సేవా కార్యక్రమాలు అందించి అండగా నిలిచిన ప్రముఖ వైద్యులు లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ వైరా మున్సిపాలిటీలో జరిగే మున్సిపాల్ ఫోర్‌లో నిలించేందుకు ఆమె సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకుడిగా ఉన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ వైద్యరంగంలో సేవారంగంలో మంచితనానికి మారుపేరుగా నిలిచి ప్రజల మన్ననలను పొందారు. ఇప్పుడు వైరా మున్సిపాలిటీలో అందరి చూపు డాక్టర్ చంద్రకళ వైపే, మున్సిపాలిటీ జనరల్ మహిళ రిజర్వేషన్ కావడంతో డాక్టర్ కాపా చంద్రకళ మున్సిపాల్ పోటీలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీలో సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్నారు.

# వైరా శిక్షణ సబ్ రిజిస్ట్రార్‌గా బి.మాధవ్

**-8 ఉద్యోగాలు సాధించిన మాధవ్ -గ్రూప్2లో 36వ ర్యాంక్**



**ప్రజాపక్షం/వైరా:** గ్రూప్2 ఫలితాల్లో 36వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన బి.మాధ వ్ మంగళవారం డిస్ట్రిక్ట్ రిజిస్టర్ శిక్షణలో భాగంగా వైరాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వరంగల్‌కు చెందిన బి.మాధవ్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది. ఎస్సార్ యూనివర్శిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మాధవ్ 2019లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగం పొంది 2025 వరకు విధులు నిర్వహించారు. మాధవ్ తండ్రి పోస్ట్‌మ్యాన్‌గ విధులు నిర్వహిస్తున్నారు. విద్యాభ్యాసంలో అత్యధిక మార్కులు సాధించుకుంటూ ర్యాంకులు సాధజంచిన మాధవ్ వరుసగా 8 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. 2018లో విఆర్‌వో, గ్రూప్ ఫోర్‌లో 37వ ర్యాంకు, సివిల్ ఎస్సై, రైల్వే ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే ఇంజనీర్ ఇలా ఉద్యోగాలు వరుసగా సంపాదించిన మాధవ్ గ్రూప్2లో 36వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ శిక్షణలో భాగంగా వచ్చిన బి.మాధవ్ వైరా సబ్ రిజిస్టార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ధ్యేయమని అన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు హైద్రాబాద్‌లో జరుగుతున్న మహిళా సంఘం జాతీయ మహాసభలు సందర్భంగా మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనం నందు ఐద్వా జెండా ఆ సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఎగురవేశారు. అనంతరం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల రజని, ధరావత్ సునీత, నల్లమోతు వాణి, మహిళా సంఘం నాయకులు దారెల్లి పద్మ, ఆళ్ల పుల్లయ్య, దారెల్లి నాగేంద్రం, మార్కపూడి రజని, బోయినపల్లి లక్ష్మీ , నోముల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగిన సిపిఐ సెమినార్ దృశ్యమాలిక











































# శీతాకాల సమావేశంలో 33 శాతం బిల్లు ప్రవేశ పెట్టాలి

**-ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్ధు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంతో కాలంగా మహిళలు పోరాటాలు చేస్తున్నారన్నారు. 1996 సెప్టెంబర్‌లో పార్లమెంటు సమావేశాల్లో భారత జాతీయ మహిళా సమైక్య అప్పటి ప్రధాన కార్యదర్శి గీతాముఖర్జీ పార్లమెంటులో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళల చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతూనే ఉన్నారని ఆమె తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళలకు తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. తగినంత సంఖ్యాబలం ద్వారా పార్లమెంటు, శాసనసభలలో వారు తమ హక్కులను వినిపించాల్సిన సమయం గీతాముఖర్జీ తన ప్రసంగంలో చెప్పారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ శక్తియుక్తులతో, తెలివితేటలతో రాణిస్తున్నారని కానీ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువేనన్నారు. ఇప్పటి వరకు లోక్‌సభలో ఉన్న 542 సీట్లకు 78 మంది మహిళా ఎంపిలు ఉండటం శోచనీయమన్నారు. రాజ్యసభలో వారి సంఖ్య 24తో మరింత దారుణంగా ఉందన్నారు. 33 శాతం ఉండాల్సిన రిజర్వేషన్ 13.3 శాతం మాత్రమే ఉందన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయాల్లోకి వస్తే అసమానతలు తొలుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. సుజన, ఎన్. జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మందా సదాలక్ష్మి, ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, జిల్లా నాయకురాలు మందడపు రాణి, బత్తినేని నీరజ, ఎస్‌కె రంజాన్‌బీ పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఆర్టిసికి రూ.19.80 కోట్ల ఆదాయం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఖమ్మం రీజియన్‌కు రూ. 19.80 కోట్ల ఆదాయం వచ్చిందని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ మంగళవారం తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల తొమ్మిది నుంచి 14 వరకు హైదరాబాద్ నుంచి ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని మధిర, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ప్రాంతాలకు, ఈనెల 15 నుంచి 19 వరకు పైన తెలిపిన ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు 676 రిజర్వేషన్, 807 రిజర్వేషన్ లేని బస్సులు మొత్తం 1483 అదనపు సర్వీసులను నడిపినట్లు ఆర్‌ఎం తెలిపారు. 2,47,227 మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు తెలిపారు. పండుగ సదర్భంగా 29.97 లక్షల కిలో మీటర్లు బస్సులు నడపడం వల్ల రూ. 19.80 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఏడు డిపోల పరిధిలో అవిశ్రాంతంగా విధులు నిర్వహించిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, శ్రామికులు, సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ సిబ్బంది, సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్లు ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు చేర్చడానికి కృషి చేశారని వారికి ఈ సందర్భంగా ఆర్‌ఎం అభినందనలు తెలిపారు. సహకరించిన ప్రయాణికులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు





**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** సిఎం కప్ కార్యక్రమంలో భాగంగా వి. వెంకటాయపాలెం గ్రామంలో క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం వి. వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను క్రీడల ఛైర్మన్, సర్పంచ్ కాపా ఆదినారాయణ ప్రారంభించారు. క్లస్టర్ పరిధిలోని వివిపాలెం, గణేశ్వరం, చింతగుర్తి, చెరువు కొమ్ముతండా, కొర్లబోడుతండా గ్రామాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు ఆదర్శ్‌కుమార్, కృష్ణ సారధ్యంలో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న మండల స్థాయి పోటీలలో పాల్గొననున్నారని క్రీడల ఛైర్మన్ కాపా ఆదినారాయణ తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు సిఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఛైర్మన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కన్వీనర్ హెచ్‌ఎం శ్రీమన్నారాయణ, ఉప సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్, వార్డు సభ్యులు మూడు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వేపకుంట్ల క్లస్టర్ పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీలను సర్పంచ్ పోట్లపల్లి రమాదేవి రాజా ప్రారంభించారు. వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ లతో పాటు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు మండల స్థాయిలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు.

# జాతరను జయప్రదం చేయండి

**- అధికారులకు ఆర్డీఓ నరసింహారావు ఆదేశం**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఫిబ్రవరి 14నుంచి జరగనున్న జాతరను జయప్రదం చేయాలని, అధికారులను ఆర్డీఓ నరసింహారావు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మంరూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో గల సంగమేశ్వరుని సన్నిధిలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జాతరకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని వారికి ఎటువంఇ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతరలో శాఖలు చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. రెండవ సమావేశంలోపు తమకు కేటాయించిన విధులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ మంచినీటి సమస్యపై స్థానికులు ఏకరువు పెట్టారు. ఊరికి నీళ్లు రావడం లేదని, జాతరకు నీటిని ఎలా? సరఫరా చేస్తారని ప్రశించారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ సదరు అధికారిని సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య శైలజ, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, సిఐ రాజు, ఆర్ఐ మిరియాల కాంత్రి, జిపిఓలు రవికుమార్, అనిల్‌కుమార్, ఎంవీ,పాలెం పిహెచ్‌సీ వైద్యుడు మహేందర్‌రెడ్డి, ధర్మకర్తల మండల చైర్మన్ రామోజీ, ఎండోమెంట్ జిల్లా ఇన్స్‌పెక్టర్ సమత, ఈఓ వేణుగోపాలచార్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బోడ వెంకన్న, బిఆర్ఎస్ నాయకుడు భూక్య శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు జాటోత్ మధు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ల్యాబ్ ట్యాప్‌లు, పరికరాలు

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లా పరిధిలోని దివ్యాంగ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉచితంగా ల్యాబ్ ట్యాప్‌లు, ట్యాబ్‌లు, అంధులు, బదిరులకు సహకార పరికరాలు అందివ్వనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 30వ తేది వరకు ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అర్హుల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. అర్హత గల దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించాలి




**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రహదారి ప్రమాదాల నివారణకు పాటుపడాలని జిల్లా ఎస్‌పి బి. రోహిత్‌రాజు అన్నారు. పాల్వంచ కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీస్‌ల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, రోడ్ ప్రమాదాలను అరికట్టడానికి దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమమే అరైవ్‌అలైవ్ 2026 అని చెప్పారు. రహదారి నియమ నిభంధనలు, ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరించటం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై తగిన సూచనలు, సలహాలను అందజేశారు.


**- జైలుకే :** ప్రభుత్వ నిషేధిత గంజాయి విక్రయించటం నేరమన్నారు. ఎవరైనా విక్రయించినా, సేవించినా నేరమని అన్నారు. పట్టుబడితే జైలుకు వెళతారని హెచ్చరించారు. గంజాయి క్రయ విక్రయాలు, తాగిన వారి వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. గంజాయికి అలవాటు పడిన పలువురు తమ విలువైన భవిష్యత్‌ను అంధకారం చేసుకొంటున్నారని అన్నారు. కావునా గంజాయి విక్రయించినా, సేవిస్తూ పట్టుబడినా జైలు జీవితం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్‌పి సతీష్‌కుమార్, జిల్లా రవాణాశాఖ అధికారి భూషితారెడ్డి, మోటారు వాహనాల అధికారి వెంకటరమణ, కళాశాల చైర్మన్ నాగమణి, సిఐ సతీష్, ఎస్ఐ. సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఆ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే చట్టపరంగా శిక్షించాలని భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ లక్షణం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామారావు వెంకట నారాయణ, సాయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటపై డ్రోన్లతో పిచికారీ



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని రైతులు మొక్కజొన్న పంటపై సాంకేతిక సహాయంతో డ్రోన్లతో మొక్కజొన్న పంటపై క్రిమి సంహారమందులను పిచికారి చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని ఈ సీజన్కు 1100 ఎకరాలలో రెండు మూడు రకాల వంగడాల మొక్కజొన్న పంటల ను చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి ,తాళ్లూరు వెంకటాపురం, కల్లూరు, లక్ష్మీ పురం, తదితర గ్రామాలలో మగ ,ఆడ పలు రకాల వంగడాలతో రైతులు రబీ సీజన్లో ఈ పంటను ఈ ప్రాంతంలో సాగు చేస్తున్నారు. దీనికిగాను చిన్న పవర్ స్ప్రేయర్లతో క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం కష్టంగా ఉంటుంది. కావున సాంకేతికతో డ్రోన్ సహాయంతో గ్రామీణ ప్రాంతాలలో తేలిక పాటిగా మందులను పిచికారి చేస్తున్నారు. దీనికిగాను రైతులకు మొక్క జొన్న పంటపై పిచికారి చేసే విధానం సాగు విధానంపై వ్యవసాయ శాఖ అధికారిని రూప, ఏఈవోలు పలు గ్రామాలలో ఎప్పటికప్పుడు రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ప్రజా బాట తో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** విద్యుత్ సమస్యల పరిష్కారం కు ప్రజాబాట కార్యక్రమం ను ప్రవేశపెట్టారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం ను నిర్వహించారు. పలు సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు తెలంగాణ+ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తతెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు గుగులోత్ వెంకటి, రావెళ్ల జ్యోతిబసు, రావెళ్ల వెంకటేశ్వరరాఉ, మాలోత్ అయోధ్య, వల్లాల కృష్ణ, జాలా కృష్ణ, రమణరెడ్డి, బొమ్మ సత్యం. జంగాల నాగేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది సత్యానారాయణరెడ్డి, రామకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

# విద్య గిరిజన పిల్లల భవిష్యత్‌కు ఏకైక సాధనం

**- ఏకలవ్య పాఠశాలను సందర్శించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** విద్య గిరిజన పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఏకైక సాధనమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళ వారం జిల్లాలోని రామవరం మండలంలో గల ఏకలవ్య మోడల్ రెషిడె న్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశా లలో సాధారణ కార్యకలాపాలు, మౌళిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సుదపాయాలపై అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవసరాలు, పాఠ్యపుస్తకాల లభ్యత, బోధనా విధానాలు, అకాడ మిక్ సపోర్టు వ్యవస్థపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసర మైన అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాఠశాల క్రీడమై ధానం అభివృద్ధి, క్రీడా పరికరాల లభ్యత, విద్యార్థుల శారీరక ఆరో గ్యం, క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, మరమ్మ త్తులకు కావాల్సిన పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులు జీవితాలను మలుపు తిప్పుతుందని, గిరి పిల్లల జీవితాల్లో చదువుల ద్వారా వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చక్క గా చదువుకుని ఉన్నతస్థానాల్లో ఉండి నలుగురికి ఆదర్శంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, బోధన, బోధ నేతర సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సిపిఐలో పలువురి చేరిక

**- కండువాలు కప్పిన రావులపల్లి రవి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో పలు వురు చేరారు. ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వందేళ్ల సిపిఐలో చేరేందుకు యువత ఉత్సాహం చూపుడటం అభినందనీయం అన్నారు. పార్టీలో చేరిన వారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరా టాలు చేయాలని, ఉద్యమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి పార్టీ అండదండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు అస లైన పేదల దరిచేరేందుకు కమ్యూనిస్టులు పాటుపడాలని, అప్పుడే ఎర్ర జెండా కింద పనిచేసిన సంతృప్తి దక్కుతుందని చెప్పారు. ఏఐటియూసి పట్టణ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్ర మంలో కాటా సత్యం, మదార్, సిహెచ్ రిషి, భీమల నరేష్, పిడియాల మధు, రేసు సబిత, రాగుల జ్యోతి పార్టీలో చేరగా సిపిఐ పట్టణ కన్వీ నర్ మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ నాయుడు, కిలారు కొండబాబు, వంక మహేష్, త్రిమూర్తులు, రామారావు, వెంకన్న, మహేష్, బాలరాజు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-ఉపాధికల్పనాధికారి శ్రీరామ్**




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ అన్నారు. ఎన్నికలు సజావుగా,పారదర్శకంగా నిర్వహించేందుకు గానూ ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు మంగళవారం ఐడిఓసిలో కార్యాలయ సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నోటీసులు జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, పోటీ చేసే అభ్యర్థుల తుదిజాబితా ప్రక టించడం, ఎన్నికల గుర్తులు కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణి, ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వ హించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యత లను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో ఉపయోగించే ఫారాలు పూర్తి, జాగ్రత్తలు తదితరం అంశాలపై ఎంపిడిఓ శ్రీనివాస్ వివరిం చారు. బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సుల ద్వారా జరిగే ఈ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ సుజా తతో పాటు సుమారు 200 మంది ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.

# మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం

**-వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి**
**-దక్షిణాది కుంభమేళాకు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..**
**-కోట్లాది మంది భక్తుల తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు : ఎమ్మెల్యే పాయం**



**ప్రజాపక్షం/మణుగూరు:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, దక్షి ణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 251 కోట్లు కేటాయించి, చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మేడారంలో నూతనంగా నిర్మించిన గద్దెలను ముఖ్యమంత్రి ప్రారంభిం చిన సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా, కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుం డా, రాబోయే వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరని విధంగా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సీఎం రేవంత్ రెడ్డి గారి దూరదృష్టికి నిద ర్శనమన్నారు. రూ. 251 కోట్లతో మేడారం రూపురేఖలు మార్చడం ద్వారా తల్లుల చరిత్రను చిరస్థాయిలో నిలిపారని కొనియాడారు. సమ్మ క్కసారలమ్మ జాతర కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తులు విశ్వసించే మహా జాతర అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీ తంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగను ఒక జాతీయ ఉత్సవంగా పరిగణించి ఏర్పాట్లు చేయడం అభినందనీ యమన్నారు. మేడారం జాతరను ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేసి నందుకు కేవలం ఆదివాసీలే కాకుండా.. దేశం నలుమూలల నుండి వచ్చే కోట్లాది మంది భక్తులంతా సీఎం రేవంత్ రెడ్డిని హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య భక్తుడిలా కుటుంబ సమేతంగా వచ్చి, తులాభారం వేసి మొక్కులు చెల్లించడం ద్వారా సీఎం భక్తిభావా నికి, సంప్రదాయానికి పెద్దపీట వేశారని అన్నారు. మేడారం ప్రాం గణం, స్వాగత ద్వారాలు, జంపన్న వాగు స్నానఘట్టాలు, సెంట్రల్ లైటింగ్ వంటి ఏర్పాట్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రులు సీతక్కకి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సమస్త భక్తజనం తరపున, పినపాక నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# టెట్ పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** టిజి టెట్ 2026 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని వేపలగడ్డలో గల అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 100 మంది హాజరు కావాల్సి ఉండగా 91 మంది మాత్రమే పరీక్ష రాశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో సాగిందని పాటిల్ చెప్పారు.

# పేదల సొంతింటి కల సాకారం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధి లోని మల్లెలమడుగు గ్రామ పంచాయితీలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతి థిగా పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, లబ్దిదారుడు మహేష్ కుటుంబ సభ్యు లను అభినందించి, నూతన గృహానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హులైన కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వ కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రత, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో వరప్రసాద్, ఏపిఓ సీతారామయ్య, పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరు గంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఆవుల రవి, తూము చిన్న రాఘవులు, దేవారపు శ్రీను, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అటవీ జంతువుల సంఖ్యను పాద ముద్రలతో లెక్కింపు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చంద్రుగొండ రేంజ్ పరిధిలో గల అటవీ ప్రాంతంలో అటవీశాఖ రేంజర్ ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుండే అటవీ జంతువుల గణన(పు లుల సంఖ్య)చేపట్టారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన అటవీ జంతువుల గణన కార్యక్రమంలో భాగంగా మద్దుకూరు అటవీ ప్రాంతాన్ని పరిశీ లించడం జరిగిందని, అడవిలో ఉన్న కణుజు, దుప్పి, జింక, ఎలుగుబండి, చిరుత, కొండ గొర్రె, తదితర జంతువుల సంఖ్యను పాదాల ముద్రల ద్వారా లెక్కించడం జరుగుతుందన్నారు. వారం రోజుల పాటు గణప కార్యక్రమం జరుగుతుం ద్నారు. ఎన్ని ఉన్నాయనే లెక్కలు దేశ వ్యాప్తంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈకా ర్యక్రమంలో సెక్షన్ అధికారి అమరేందర్‌సింగ్, బీట్ అధికారి భాస్కర్, ఎస్‌జిఓలు సంతోష్ కుమార్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 23 నుండి 25 వరకు ఖమ్మంలో మూడు రోజుల పాటు జరిగే ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్‌యు) 23వ రాష్ట్ర మహాసభలను జయప్రథం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు మంగళ వారం పోస్టర్‌ను స్థానిక ప్రభుత్వ జూ.కలేజీ ఆవ రణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిగేల మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సంక్షో భంలో ఉందని, పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడు తున్నారని, వసతి గృహ విద్యార్థులు మరింత ఇబ్బందులు పాలవుతున్నారని మండిపడ్డారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ, రెగ్యులర్ సిబ్బందిని నియమించా లని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ భవిష్యత్ పోరాటాలకు మహాసభల సాక్షిగా కార్యచరణ చేయనున్నట్లు చెప్పారు. ఈ మహాసభల విజయవంతానికి వేలాదిగా విద్యా ర్థులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జార్జ్, ప్రవీణ్, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలు కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరి ధిలోని పాత గంగారం గ్రామ పంచా యితీ కార్మికుడు మీడియం ముత్యాలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఏఐటియూసి నాయ కులు మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. దశ దిన కర్మల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని కుటుంబానికి అందజే శారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న తోటి కార్మికుల్లో ఎవరైనా ఆప దలో ఉన్నప్పుడు ఒకరికొకరు సహాయంగా నిలబడాలని, తమకు తోచినంత సహాయం చేయ డంతో పాటు వెళ్లి పరామర్శించడం ద్వారా బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించవచ్చని తెలిపారు. ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి మండల కార్యదర్శి ఎస్‌కే జబ్బార్, గ్రామ పంచాయితీ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గద్దల మహేష్, చాప వెంకటేష్, చిట్టిబాబు, కొరస పొట్టి, కుంజా రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే..

## యాత్ర ప్రారంభించిన చిన్నజీయర్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అందరికి ఆరోగ్యం... భూమికి, రైతులకు, సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు చిన్నజీయర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ యోగ విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు. తొలుత జరిగిన సభలో ఆయన మాట్లాడారు... రామచంద్రుడు అనుగ్రహం తోనే నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు. సుఫలాఅయినా భూమిని నిస్పలంగా చేసే ప్రయత్నాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరిని పోషించే భూమి ని రెండు, మూడు పంటలు పండిస్తే తాగటానికి కూడ నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాస ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు. మనిషికి కావాల్సిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలిని, నీటిని, నేల ను మనిషి పాడుచేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్ల కు పూర్వమే ప్రకృతి పై దాడి జరుగుతుందనిఅన్నారు. ప్రతీ వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. ప్రకృతి బాగున్నప్పుడే మనిషి బాగుంటాడన్నారు. మనిషి ఒంటరి జీవికాదని, సంఘ జీవి అన్నారు. సర్వ సేవ చేసినప్పుడే మాదవ సేవ చేసినట్లు అన్నారు. మాదవ సేవగా సర్వ ప్రాణి సేవ అన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మంచి భూమి, మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు, భూమి కి సమాజం కు క్షేమం,కలగాలనే ఉద్దేశ్యంతో సుఫలా యాత్ర ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రకృతి, గోవులను, భూమాత ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాటిని నాశనం చేసి, మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలు బాగుండాలని అందుకు సుఫలా యాత్ర ను చేపట్టినట్లు తెలిపారు. యోగ విద్యాలయం నుంచి రామదాసు మందిరం వరకు పాదయాత్ర సిద్ధార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకుపాదయాత్ర, సిద్ధార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకు సుఫలా యాత్ర ను నిర్వహించారు. ఆయన వెంట పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రామదాసు మందిరం లో ఘనంగా స్వాగతం పలికారు. మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రామదాసు కాంస్య విగ్రహంకు నివాళులు అర్పించారు. అనంతరం ఆడిటోరియం లో ప్రసంగించారు. 100 ధాన్య రకాలను ప్రదర్శించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల ను ప్రదర్శించారు. గోవుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ, ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.వై.రామచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అక్కున చేర్చుకుని అంగవైకల్యాన్ని దూరం చేయాలి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మనిషి జీవితంలో అంగవైకల్యం కేవలం శరీరానికి తప్పా వారి జీవన విధానానికి అడ్డం కాదని ప్రతి మనిషి దివ్యాంగులను అక్కున చేర్చుకుని వారి అంగవైకల్యాన్ని దూరం చేయాలని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఇఓ కామల్ల సునీల్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు స్కూల్లో జరిగిన దివ్యాంగుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల జీవనం విధానంపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, వారిని బాల్య వయస్సులోనే గుర్తించి తగి న మాసిక చికిత్స అందించినట్లయితే మంచిగా ఉన్న పిల్లలు లాగానే అంగవైకల్యం దూరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి చికిత్స అందిస్తుందని, ప్రభుత్వాల ద్వారా అందించే వారి రోజువారీ జీవనం కోసం అందించే యంత్రాలను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నా రు. ప్రత్యేకంగా పిండిప్రోలు గ్రామం లో చైల్డ్ మానసిక వ్యాధి నిరోధక సిబ్బందిని ఏర్పాటు చేశారని, ప్రతిఒక్కరూ మానసికంగా బాధపడే పిల్లలను ఆ కేంద్రానికి పంపడం ద్వారా వారికి సరైన అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, పంచాయతీ కార్యదర్శి టి.రాజు, మానసిక వికలాంగుల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రేమ్‌కుమార్, ఇందిరా దేవి కాంతి ఫ్రీ ప్రైమరి స్కూల్ ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి, అంగన్వాడీ కార్యకర్తలు కేతమ్మ, విజయరాణి, మాధురి, కవిత, ఆశావర్కర్లు జ్యోతి, సుజాత, మానసిక పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** వైరా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రారంభించారు. వైరా ఎస్సై పుప్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, రాంపూడి రోశయ్య, పొదిల హరినాథ్, పాలేటి నర్సింహారావు, కన్నెగంటి నగేష్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, గరిడేపల్లి కిషోర్, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, చెరుకూరి కిరణ్, దాసరి దానియేలు, మిట్టపల్లి నాగి, బిడికె.రత్నం, పెద్దప్రోలు లక్ష్మ య్య, మాజీ కౌన్సిలర్ బత్తుల గీత, గుడిపూడి సురేష్, వీరంశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మొదటి రోజు పోటీలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సీఎం కప్ గ్రామస్థాయి క్రీడల పోటీల్లో భాగంగా మంగళవారం మొదటి రోజు గంగారం, సదాశివుని పాలెం క్లస్టర్లలో వివిధ క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి.గంగారం క్లస్టర్‌లో జరిగిన వాలీబాల్ పోటీల్లో గంగారంపాకలగూడెం సంయుక్త జట్టు విజేతగా నిలవగా, బేతుపల్లి జట్టు రెండో స్థానాన్ని సాధించింది.సదాశివుని పాలెం క్లస్టర్‌లో వాలీబాల్‌లో సదాశివుని పాలెం జట్టు విజయం సాధించగా, తుంబూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. కబడ్డీలో తుంబూరు జట్టు మొదటి స్థానం, కిష్టాపురం జట్టు రెండో స్థానం పొందాయి. బాలికల వాలీబాల్‌లో సదాశివుని పాలెం జట్టు విజేతగా, తుంబూరు జట్టు రన్నరప్‌గా నిలిచాయి.విజేత జట్లకు సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచులు దొడ్డా రాజేంద్రప్రసాద్, కాకర్ల రేవతి, చాట్ల దుర్గ, కూసంపూడి వీరబాబు,మందపాటి మౌనికరెడ్డిలు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దల సహకారంతో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# నేడు పెద్దమ్మతల్లి గుడిలో టెండర్ కం వేలం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న (శ్రీకనకదుర్గ) పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆలయానికి చెందిన నూతన కాంప్లెక్స్‌లో గల ఒకటి, రెండు, మూడు, పాత కాంప్లెక్స్‌లోని మూడు, నాలుగు నెంబర్‌లు గల షాపులు, అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునేందుకు లైసెన్స్ హక్కు, పూలు, పూల దండలు విక్రయానికి, ఫోటోలు తీసుకొనేందుకు లీజు హక్కుల కోసం మరియు దేవాలయం ఆధ్వర్యంలో ఉన్నటువంటి 5000 అమ్మవారి చీరలు అమ్మకోవటానికి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు.దేవాలయానికి అవసరమైన వివిధ వస్తువులు సరఫరా చేసేందుకు సీల్డ్ కొటేషన్‌లు కోరుచున్నామని చెప్పారు. కార్యాలయంలో సీల్డ్ కొటేషన్స్ అందుబాటులో ఉన్నాయని, పూర్తి చేసిన కొటేషన్‌లను టెండర్ బాక్స్‌లో వేయాలని ఆమె సూచించారు.

# డిప్లొమా ఫలితాల్లో మిస్ట్ విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని కొత్తూరులో గల మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 2025 26 విద్యా సంవత్సరంలో డిసెంబర్ నెలలో నిర్వహించిన డిప్లొమా మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మం చి పేరు తీసుకొచ్చారని ప్రిన్సిపల్ డా. చలసాని హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎస్సి, ఈసిఇ విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు 9కి పైగా సీజీపీఏలు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని. సాంబశివరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామ చంద్రరావు , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లేసితండ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విజేతలకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బహుమతులను ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి గెలుచుకున్న పెద్దతండా టీంకు రూ.30వేలతో పాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి గెలుపొందిన తాళ్లేసితండా టీంకు రూ.15వేలుట్రోఫీ, తృతీయ బహుమంతి గెలుపొందిన రేగులతండాటీంకు రూ.10వేలుట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మొహ్మద్ గౌస్‌పాషా, మండల నాయకుడు మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, శాఖ సెక్రటరీ ధరావత్ కృష్ణ, పోటీ నిర్వాహకుడు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సంక్రాతి పండుగను పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా అందజేసున్న బతుకమ్మ చీరెలను ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలో మంగళవారం పంపిణీ చేశారు. వీటిని అక్కడి రేషన్‌షాపుల ద్వారా మహిళ సంఘాలతో పంపిణీ చేపిచారు. జలగంనగర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ఏదులాపురంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు మహిళలకు అందజేశారు. అలాగే ఆయా ఊర్లలోని కార్యదర్శులు,వార్డు ఆఫీసర్లు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ నేతలు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, దండి రంగారావు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ జూదంపై పోలీసుల ఉక్కుపాదం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, జూదంపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టినట్లు మంగళవారం ఒక ప్రకటన విడుధల చేశారు. ఏసీపీ వసుంధరా యాదవ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి 77 మందిని బైండోవర్ చేయగా, 17 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో రూ.61,285 నగదు, 12 కోళ్లు, 6 పదునైన ఆయుధాలు, 50 మోటార్ సైకిళ్లు, 28 సెల్‌ఫోన్లు, పందెం స్లిప్‌లు తదితర జూద సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పలు అక్రమ జూద స్థావరాలను మూసివేశారు.అటవీ, సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ నిఘాతో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఆపరేషన్లు నిర్వహించారు. అక్రమ కార్యకలాపాల పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని పోలీసులు స్పష్టం చేస్తూ, కోడిపందాలు, జూదం శిక్షార్హ నేరాలని ప్రజలకు హెచ్చరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# పద్మశాలి సంఘం భవనానికి స్థల వితరణ



**ప్రజాపక్షం/ఇల్లందు:** పద్మశాలి సంఘం భవనానికి కీర్తిశేషులు కస్తూరి లక్ష్మీ నరసింహం, భార్య కస్తూరి మల్లమ్మ పద్మశాలి సంఘం భవనం నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఉదయం కస్తూరి మల్లమ్మ(98)మృతి చెందారు. భవనానికి స్థలాన్ని వితరణ చేసి తన నిస్వార్ధాన్ని చాటుకున్నారని పద్మశాలి సంఘం సమావేశమై వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పూస కోయిల, ఉపాధ్యక్షులు గడదాసు నాగేశ్వరరావు, కార్యదర్శి గంగుల రఘుబాబు, మంచికట్ల శ్రీనివాస్, దేవులపల్లి విశ్వనాథం, తదితరులు సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.